సీనియర్ జర్నలిస్టు కోల జనార్ధన్ సారథ్యంలో ...
TEL TEL/2014/58777
MUNNURUKAPU GLOBAL NETWORK
మున్నూరుకాపు న్యూస్
సోమవారం, 12 అక్టోబర్ 2026



రాజకీయ ప్రాతినిధ్యమే ధ్యేయం



12న ఖమ్మంలో ఆత్మీయ సమ్మేళనం
నూతన కమిటీ ప్రమాణ స్వీకారం
మీడియా సమావేశంలో మున్నూరు కాపు సంఘం నేతలు

ఖమ్మం జిల్లా: మున్నూరు కాపు న్యూస్ :

తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాల్లో అత్యధిక జనాభా కలిగిన మున్నూరు కాపు సామాజిక వర్గానికి సరైన రాజకీయ ప్రాతినిధ్యం దక్కడంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సంఘం నూతన జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, సంఘం నాయకులు కొత్తా సీతారాములు ఆవేదన వ్యక్తం చేశారు.ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం, విస్తృత స్థాయి ఆత్మీయ సమ్మేళనాన్ని ఈనెల 12వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల కు ఖమ్మంలోని మున్నూరుకాపు హాస్టల్ (బాలుర వసతి గృహం) ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు సంఘ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను శనివారం జరిగిన మీడియా సమా వేశంలో వారు వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రం నుండి కేబినెట్‌లో మున్నూరు కాపులకు ప్రాతినిధ్యం ఉండేదని, కానీ ప్రస్తుత ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యం లభించకపోవడం విచారకరమని పేర్కొన్నారు. రాబో యే రోజుల్లో తమ సామాజిక వర్గానికి రాజకీయంగా, చట్టసభల్లో, కేబినెట్‌లో తగిన గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజ్యసభ సభ్యులు, సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర సారథ్యంలో ఒకేకులం – ఒకే సంఘం అనే నినాదంతో సమైక్యంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా శీలంశెట్టి వీరభద్రం, ప్రధాన కార్యదర్శిగా దేవేందర్, కోశాధికారిగా మండూరు పూర్ణచందర్ రావు తో పాటు నూతన జిల్లా కమిటీని ఏకాభి ప్రాయంతో ఎన్నుకున్నట్లు వివరించారు. ఈ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంతో పాటు మహిళా, యూత్, టౌన్, రైతు, కార్మిక అనుబంధ సంఘాలను కూడా అదే రోజున ప్రకటించనున్నట్లు చెప్పారు. పార్టీలకు అతీతంగా జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలోని మున్నూరు కాపు బంధువులు, ప్రజాప్రతినిధులు, నాయకులు వేలాదిగా తరలివచ్చి ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మన హక్కుల పరిరక్షణ, యువతకు ఉపాధి, విద్యావకాశాలు, సామాజిక ఐక్యత సాధన కోసం ప్రతి ఒక్కరూ ఈ సమ్మేళనంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.విలేకరుల సమావేశంలో కాపు సంఘం నాయకులు కొత్తా సీతారాములు, ఏ. గాంధీ, తోట రామారావు, మెంతుల శ్రీశైలం, పారా నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వర్లు, హన్మంత రావు, ఏ. ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



